



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 19, మే, 2025




# కోతులతో ప్రభుత్వానికి లక్షల్లో నష్టం

- కోతుల దండయాత్రతో... ప్రజలు బేజారు
- మీదపడి కరుస్తున్నాయి... రక్తం కళ్ల చూస్తున్నాయ్
- భయంతో గగ్గోలు పెడుతోన్న జనం

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - కోతులు కరిస్తే కోట్లల్లో ప్రభుత్వానికి భారం పడుతోంది... వారికి వ్యాక్సిన్ కొనుగోలు చేయాలంటే సుమారు వెయ్యి రూపాయలు ఖర్చవుతుంది. దీని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, ప్రభుత్వానికి కోతుల వల్ల ఆర్థికంగా పెను భారం పడుతోంది. కోతుల బెడదతో జనం బేజారెక్కిపోతున్నారు. ఎప్పుడు ఎక్కడ ఏమి చేస్తాయో తెలియని పరిస్థితి భయానక వాతావరణం నెలకొంది. ఒక్కసారిగా ఇళ్లపై దాడి చేసి బీభత్సం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు భయంతో వణికిపోతున్నారు. రోడ్లపై వెళ్తున్నప్పుడు ఒక్కసారిగా మీదపడి దాడి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో మీద పడి కరుస్తున్నాయి కూడా. అందులో భాగంగానే ఆదివారం కొంతమందిని కోతులు మీద పడి దండ యాత్ర చేస్తున్నాయి.

2లో




- ఆదివాసీలు ఐక్యతగా ఉండాలి
- ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడాలి
- ఆదివాసి యువత పోరాట మార్గాన్ని ఎంచుకోవాలి
- లంబాడీల తొలగింపు విషయంలో రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలి
- ఆదివాసి మహా గర్జన సభలో రాష్ట్ర నాయకులు మైపతి అరుణ్ కుమార్

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలంటే పోరాట మార్గమే శరణ్యమని రాష్ట్ర ఆదివాసి పోరాట సమితి అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక సింగరేణి కాలరీస్ హైస్కూల్ గ్రౌండ్లో జరిగిన ఆదివాసి మహాగర్జన సభలో ఆయన మాట్లాడారు. చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, 48 సంవత్సరాలుగా లంబాడీలు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని ఈ విషయంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఏమి మాట్లాడకుండా చేతులు ముడుచుకుని కూర్చుంటూ ఆదివాసులకు తీరని అన్యాయాన్ని తలపెడుతున్నారని ఆయన విమర్శించారు. ఆదివాసీల ఓట్లతో గెలుపొందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడకుండా జాతినే అవమాన పరుస్తున్నారని అన్నారు. 1970 ముందు 90 వేల జనాభాగా ఉన్న లంబాడీలు తమ సంతతిని పెంచుకుంటూ నేడు 50 లక్షల పైగా తయారయ్యారని, ఆదివాసీలకు దక్కవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల ను అక్రమంగా వాడుకుంటున్నారని విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల మూలంగా లంబాడీలు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని, రాజకీయ లబ్దికోసం ఇందిరాగాంధీ ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు.



2లో




## మినీ స్టేడియం సందర్శించిన పొంగులేటి మాధురి

ఎంపీ నిధులతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుకు హామీ

కల్లూరు మే18(సూర్య న్యూస్)" : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి ఆదివారం కల్లూరు మినీ స్టేడియాన్ని సందర్శించారు. అనంతరం చిన్న పిల్లలతోకాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు పసుపులేటి వీర రాఘవయ్య చిన్నపిల్లలకు సంబంధించిన చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలని పొంగులేటి సతీమణి మాధురి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన పొంగులేటి సతీమణి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామి రెడ్డి నిధుల నుండి 10 లక్షల రూపాయలు తో నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2వ పేజీలో...




## జి.ఎం నియామకం ఎప్పుడు...?

- అటకెక్కిన సి అండ్ ఎం.డి హామీ
- సుమారు రూ. 4 కోట్ల తో జి.ఎం కార్యాలయం నిర్మాణం
- 2 మిలియన్ టన్నుల ఉత్పత్తి అందే దగ్గర ఉన్న జి.ఎం
- 14 మిలియన్ టన్నుల ఉత్పత్తి అందించే సత్తుపల్లికి ఎందుకు జి.ఎం లేరు

7లో

## మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్‌కు రూ.162.54కోట్లు విడుదల

వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు

ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు



రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

8లో

# కోతులతో ప్రభుత్వానికి లక్షల్లో నష్టం





మొదటి పేజీ తరువాయి

ఆదివారం పర్వత లక్ష్మీబాయి (50) కోతుల దాడిలో కాలుకు బలమైన గాయమైంది. అలాగే తోట కనకమ్మ (80) కోతుల దాడిలో తలకు బలమైన గాయం, రెండు చేతులు విరిగిపోయాయి. మండల పరిధిలో మొండికుంట, మల్లెల మడుగు, సీతారామపురం, బీజీ కొత్తూరు, రామచంద్రపురం, నెల్లిపాక, వెల్లి పక్క బంజర్, పలు ప్రాంతాల్లో కూలీ నాలీ చేసుకుని జీవించే పేదరిక కుటుంబాలకు, ఇళ్లల్లో ప్రవేశం, అంతేగాకుండా పెరట్లో, కాయగూరలు ఆకు కూరలు, పళ్ల మొక్కలను ధ్వంసం చేయడం, మనుషులు కనిపిస్తే దాడి చేయడం, దాడిలో బలమైన గాయాలతో రక్త స్రావంతో, అనేక ఇబ్బందులు పడుతున్నారు. అటవీ ప్రాంతంలో జీవించాల్సిన కోతులు గత ఐదారేళ్ల నుంచి పల్లె ప్రాంతాల్లోకి వలస రావడంతో గత ఐదారేళ్ల నుండి పల్లెల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### కూలీ నాలికి పోవాలంటే ఇంటి దగ్గర ఒక మనిషి కాపలా ఉండాల్సిందే :

కూలీ పనులకు వెళ్లాలంటే జనం తమ ఇంటి వద్ద ఒక మనిషిని వాచ్ మెన్ లా పెట్టి పోవాల్సిన దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అడవిలో జీవించాల్సిన జంతువులు పల్లెల్లోకి వలసలుగా వస్తున్నాయి. దీంతో కోతుల వల్ల సమస్య మరింత జటిలమవుతోంది. ఇళ్ల మధ్యలో కోతులు తమ ఆకలిని తీర్చుకునేందుకు అడ్డొచ్చిన వారిని చాలా క్రూరంగా కరిచి వేస్తున్నాయి. కోతుల దాడిలో గాయాల పాలై రక్తస్రావం కావడంతో క్షతగాత్రులు బెంబేలెత్తి పోతున్నారు. కూలీ నాలీ చేసుకోవడానికి కోతులు భారంగా మారింది. కుటుంబంలో వ్యవసాయ కూలీలు, దినసరిపరులకు వెళ్లాలంటే ప్రత్యేకంగా ప్రతి ఇంటికి ఒక మనిషి కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూలీనాలీ చేసుకుని జీవించే వారికి ఒక మనిషి తన కుటుంబాన్ని పోషించడానికి ఈ కోతుల సమస్యతో వారికి పెనుభారంగా మారింది.

### ప్రజా ప్రతినిధులు లేక... నిద్రావస్థలో పంచాయతీ కార్యాలయాలు

పాలక పక్షం గడువు పూర్తయినందున ప్రతి పంచాయతీలో అధికారులను మార్గ నిర్దేశం చేసే ప్రజా ప్రతినిధులు లేక పోవడంతో సమస్య మరింత ముదిరిపోతోంది... ప్రజల సమస్యలు పరిష్కారంలో అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. ఇకనైనా అధికారులు తగిన విధంగా స్పందిస్తే కానీ కోతుల నుంచి బయట పడే పరిస్థితులు ఏర్పడతాయని పలువురు సూచిస్తున్నారు.

### ఆహార పదార్థాలను చిందరవందర చేస్తున్నాయి...

తదితర ప్రాంతాల్లో గుంపులుగా సంచరిస్తున్న వానరాలతో తీవ్ర భయాందోళనకు గురవుతున్నాం. ఇళ్లలోకి చొరబడి నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలను చెల్లాచెదురు చేసి, దొరికిన వస్తువులను విసిరి కొట్టి, పూలమొక్కలు, కుండీలు ధ్వంసం చేస్తున్నాయి. గట్టిగా అదిలిస్తే మీద పడి గోళ్లతో గీరుతున్నాయి. పళ్లతో కొరికి గాయాలు చేస్తున్నాయి. సంబంధిత పంచాయతీ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదు.

### ప్రజా ప్రతినిధులు లేరు... ప్రత్యేక అధికారులు నియమించిన నిరుపయోగం...

ప్రజా సమస్యలపై ప్రతిస్పందించాల్సిన ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఫలితం కన్పించడం లేదు. వారు పారిశుధ్య పనులు, ప్రజా సమస్యలపై గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు స్పందించిన దాఖలాలే కరువయ్యాయి.

### ఏఆర్వీ వ్యక్తులకి లక్షల రూపాయలు దుర్వినియోగం

యాంటీ రాబీస్ వ్యాక్సిన్ (ఏఆర్వీ) కోతులు, జంతువుల దాడిలో గాయాలైన వారికి స్వల్పంగా ఉన్న వారికి మూడు డోసులు, ఎక్కువ మొత్తంలో ఉంటే ఐదు డోసులు వ్యాక్సిన్ ఇవ్వాల్సిందే. గ్రామాల్లో ఎక్కువ మొత్తంలో కోతుల దాడిలో గాయాలవడంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి వ్యాక్సిన్ కొనుగోలు చేయాల్సిందే. గాయం తలిగిన వారికి వ్యాక్సిన్ కొనుగోలు చేయాలంటే సుమారు వెయ్యి రూపాయలు ఖర్చవుతుంది. దీని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, ప్రభుత్వానికి కోతుల వల్ల పెను భారం పడుతుంది.

### అటవీ శాఖ అధికారులు స్పందించాలి... కోతుల బారీ నుండి రక్షణ కల్పించాలి...

అటవీ ప్రాంతంలో జీవించాల్సిన జంతువులు పల్లెల్లోకి రావడంతో, ప్రజలకు రక్షణ కోల్పోవడంతో వాటి దాడిలో గాయాలతోపాటు ఆరోగ్యం క్షిణించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పదవీ శాఖ అధికారులు గ్రామంలో ఉన్న కోతులను బంధించి దూర ప్రాంతంలో ఉన్నటువంటి జూ పార్కులకు తరలించాలని విజ్ఞప్తి సూచిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలి- కే.సారయ్య




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.సారయ్య అన్నారు. ఆదివారం నెంబర్ 2 బస్తిలో జరిగిన 4,5 వార్డుల శాఖ మహాసభలో సారయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ పార్టీ నేనని అన్నారు. ఎన్నికల్లో ఓడిన, గెలిచిన ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు . సిపిఐ సభ్యులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు.ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా పోరాటాలే ప్రాణంగా గత వంద సంవత్సరాలుగా సిపిఐ ప్రయాణిస్తుందన్నారు. ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే ఎజెండగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని, దున్నేవాడికే భూమి దక్కాలని, శ్రమ, దోపిడీకి వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందించాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. అనంతరం నాలుగు, ఐదు వార్డులకు శాఖ కార్యదర్శిగా కొత్త రాజయ్య, సహాయ కార్యదర్శులుగా సారయ్య, పోలు వెంకటస్వామి, 23 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, భైరవేని సదానందం, మన్నన్, గట్టయ్య,సరిత, మమత, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలి

మొదటి పేజీ తరువాయి




రాష్ట్రంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల కుట్రలను తిప్పికొట్టాలంటే ఆదివాసులు అంతా కలిసి ఐక్య పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసి ఐక్య పోరాట సమితి నాయకులు పోడెం బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విషయంలో ఒక కమిటీని వేసి సామాజిక, ఆర్థిక,మానవ శాస్త్రం, భౌగోళిక అంశాలపై అధ్యయనం చేసి అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభల్లో చర్చ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్టీ తెగను గుర్తించాలంటే సామాజికంగా అడవి ప్రాంతంలో చిన్న చిన్న గుంపులుగా నివసించి ఉండాలని, పొడు వ్యవసాయం, ఆటవి ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తూ ఉండాలని,ఇటువంటి జీవన విధానాలు ఏమీ లేని లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసులకు అన్యాయాన్ని తలపెట్టారని ఆయన విమర్శించారు. ఇప్పటివరకు ఆదివాసీల సమస్యల విషయంలో ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని ఇక పోరాట మార్గమే తమకు శరణ్యమని భావిస్తూ అడుగులు వేస్తున్నామని ఆయన అన్నారు. మహారాష్ట్రలో లంబాడీలు బీసీలుగా ఉన్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వీరిని ఎస్టీ జాబితాలో చేర్చడంతో మహారాష్ట్రకు చెందిన లక్షలాది కుటుంబాలు వలస వచ్చి ఆదివాసులను నట్టేట ముంచాయని ఆయన విమర్శించారు. ఈ సభకు కల్తీ సత్యనారాయణ అధ్యక్షత వహించగా మెట్ల పాపయ్య, రాంబాబు, ఇసం సుధాకర్, ఏఈడబ్ల్యుసి రాష్ట్ర నాయకులు జనార్ధన్, పోలేపల్లి వెంకటేశ్వరరావు, రామకృష్ణ, బుగ్గ విశ్వనాథం, జోగా రామబ్రహ్మం, ఆర్ఎం పాపారావు, వాసం ఆనంద్, ఆధార్ సొసైటీ నాయకులు కిషోర్,గుగ్గిల రామస్వామి, జారే కృష్ణ, వట్టెం సాయిలు, గుమ్మడి సమ్మయ్య, మహిళ సంఘం నాయకురాలు వీసాల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీయుల భారీ ప్రదర్శన

ఆదివాసి సింహగర్జన సభ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆదివాసి లు ఇల్లందు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. లంబాడీలను ఎస్టీ జాబితాలోని తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డులతో ఆదివాసి మహిళలు అధిక సంఖ్యలో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆదివాసుల సాంప్రదాయ నృ త్యాలు ప్రదర్శనలో పలువురిని ఆకర్షించారు. ఈ ప్రదర్శన గోవింద్ సెంటర్ నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్, బుగ్గ వాగు, సెంటర్ పాత బస్టాండ్, జగదంబ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ ల మీదుగా సభస్థలి అయిన సింగరేణి హై స్కూల్ గ్రౌండ్కు చేరుకుంది. ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మినీ స్టేడియం సందర్శించిన పొంగులేటి మాధురి

మొదటి పేజీ తరువాయి




పిల్లలకు కావలసినటువంటి జారుడుబల్లలు, స్ప్రింగ్ బోర్డులు, రొటేటింగ్ వీల్స్, స్ప్రింగ్ బోర్డ్స్, అన్నిటిని ఏర్పాటు చేయటానికి ఖమ్మం ఎంపీ నిధులనుండి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయుటకు ఆమోదం తెలిపిన సందర్భంగా క్రీడా ప్రాంగణమునకు వచ్చేటటువంటి చిన్నపిల్లల తల్లిదండ్రులు వాకర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీర రాఘవయ్య, షటిల్ కోచ్ తల్లపు రెడ్డి గౌతమ్ రెడ్డి, కబడ్డీ కోచ్ జి శ్రీనివాస్, అథ్లెటిక్స్ ట్రైనర్ నల్లగట్ల నాగబాబు, కల్లూరు ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్, తిరుమల పొంగ శ్రీనివాసరెడ్డి,కోడిసే విజయ్ కుమార్, కల్లూరు మండల గేమ్స్ కమిటీ మెంబర్స్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# వికలాంగులకు చేతి సంక కర్రలను ఇప్పించిన ఆటో ముజాహిద్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** వికలాంగ సేవ తత్పరుడు ఇల్లందు పట్టణ మండల సాజన్ ఆటో సంఘం అధ్యక్షుడు గా వికలాంగులకు సేవ చేస్తున్న వికలాంగ ఆటో మహమ్మద్ ముజాహిద్ కృషి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు వికలాంగ సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనిన్, అధికారుల ఆధ్వర్యంలో ఆదివారం 21 పిట్ కు చెందిన సాగబోయిన సమ్మయ్య, పిల్లి. సంతోష్, (మామిడి గుండాల) ఇల్లందు పట్టణ 14 నెంబర్ బస్తికి చెందిన కైకకు చేతి సంక కర్రలను సంఘ సేవకుడు బనాతి మోజేష్ చేత అందించారు.ఈ సందర్భంగా సాజన్ మండల అధ్యక్షుడు ముజాహిద్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం వృద్ధుల, గర్భిణీ స్త్రీల ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. తాను ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నానని భార్యా పిల్లలను పోషిస్తున్నానని ఒకపక్క ఆర్థిక ఇబ్బందులను తట్టుకుంటూ మరో ప్రక్క వికలాంగుల సంక్షేమం కోసం వికలాంగులకు ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాలను ఇప్పించేందుకు కృషి చేస్తూ ముందుంటున్నానని తెలిపారు.సుభాష్ నగర్ నుండి 21 ఫీట్, 24 ప్రధాన రహదారుల వద్ద నిలబడ్డ వృద్ధులను గర్భిణీ స్త్రీలను ఉచితంగానే తన ఆటో ద్వార వారి గమ్యస్థానానికి చేరుస్తున్నానని ముజాహిద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాజన్ ఇల్లందు మండల టౌన్ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్‌తొ పాటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజేష్, ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల నరసయ్య, ఉపాధ్యక్షుడు మందడి వెంకన్న, వల్లపు రాజు, శీను, హైమావతి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి, పిఎంపిలు ప్రధమ చికిత్స మాత్రమే నిర్వహించాలి

## ఇల్లందు డివిజన్ అధ్యక్షులు కాంతారావు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు డివిజన్లో పనిచేస్తున్న ఆర్.ఎం.పి, ఎంపీ సోదరులు ప్రభుత్వ ఆదేశాల మేరకు క్లినిక్ లకు వచ్చే రోగులకు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని ఇల్లందు డివిజన్ నూతన అధ్యక్షులు కాంతా రావు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయనమాట్లాడారు. ప్రతి ఆర్.ఎం.పి పి.ఎం.పి లు ప్రభుత్వా నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి ఉండాలన్నారు. ప్రధమ చికిత్స మాత్రమే నిర్వహించాలని, అర్హతకు మించి వైద్యం చేయరాదని తెలిపారు. గ్రామీణ వైద్యుల సహాయ సంఘం సమావేశం జూన్ 1న నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు,ఎస్.కె అన్వర్ పాషా, కార్యదర్శి మోహన్ రావు, కోశాధికారి పివి భద్రం, సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శిలు రవికుమార్, లక్ష్మణ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సీనియర్ వైద్యులు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలి-ధారరమేష్





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఆర్య వైశ్యులు విద్యా, వైద్య, వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారని భద్రాది కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధార రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక కలసి బస్తి 18 వార్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధారా రమేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా భవన నిర్మాణ కొరకు స్థల సేకరణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేసినప్పుడు మేనిఫెస్టోలో చెప్పినటువంటి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు ప్రతి మండలంలో పది సభ్యత్వాలు పేద ఆర్యవైశ్యులకు అందించడం జరిగిందన్నారు.త్వరలో కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తామన్నారు.పేద ఆర్యవైశ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కూడా ఇవ్వటం జరిగిందన్నారు. హైదరాబాదులోని ఆర్యవైశ్య హాస్టల్ నందు అర్హులైన ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉచిత వసతి ఏర్పాటు చేపిస్తున్నానమని తెలిపారు.జిల్లాలోని ఉన్నటువంటి పేద ఆర్యవైశ్యులకు ఎటువంటి కష్టం వచ్చిన వారికి అండదండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, కోశాధికారి తాతా శ్రీనివాస్‌రావు, ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, జిల్లా పొలిటికల్ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి కిషోర్, ఉపాధ్యక్షుడు దారా ధీరజ్, నరేంద్రుల అమర్ గుప్తా, తల్లాడ సాయి కుమార్, దివ్వెల నాగేశ్వరరావు, తాటిపల్లి సుబ్బారావు, మైలవరపు బసవయ్య, గౌరిశెట్టి పురుషోత్తం, చందా భద్రం, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, సుబ్బారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఈనెల 20న నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

## అఖిలపక్షం నాయకులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల పిలువు మేరకు ఈనెల 20న ఇల్లందులో జరుగు నిరసన ప్రదర్శనకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు సారంగపాణి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఐ నబి, ఐఎన్టియుసి జిల్లా నాయకులు బి.వెంకటనారాయణ, టియుసిఐ ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్లు పిలుపునిచ్చారు. టియుసిఐ ఇల్లందు ఏరియా ఆదివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను యుద్ధ ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాలను ఆపాలని,కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్,స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ, బిఆర్‌టియు జిల్లా నాయకులు ఉపేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి తిరునాళ్ల మహెూత్సవం

## పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని మొద్దులగూడెం గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఉన్న పెద్దమ్మ తల్లి తిరునాళ్ల మహెూత్సవంలో భాగంగా అమ్మవారిని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ అమ్మవారి దయతో ఆయురారోగ్యాలతో, పాడి, పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో దొడ్డ భాస్కర రావు, బొగ్గం యెహెూషువ, స్వర్ణాల శ్రీనివాసరావు, కుంచం మారేష్, మాటూరి సీతారామయ్య,కందుల వెంకటేశ్వరావు, మొగిలి వెంకటేశ్వరావు, నారం లక్ష్మయ్య, తోగర్త నాగు,గణపా రాము, దొండపాటి రామారావు, బొంతు రాజశేఖర్ పాల్గొన్నారు.

# గొమ్ముగూడెంలో రెండవ ఇసుక క్వారీ ప్రారంభం





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని గొమ్ముగూడెం గ్రామ పంచాయితీలో ఆదివారం రెండవ ఇసుక క్వారీ ఆదివారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. 2012 వ సంవత్సరంలో అడవిపుత్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ 25 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను ప్రభుత్వానికి అప్పగించారు కొన్ని అనివార్య కారణాలవల్ల క్వారి నిలుపుదల చేసారుమళ్లీ ప్రభుత్వం అనుమతించిందంటూ 98 వేల క్యూబిక్ మీటర్లు సొసైటీ ద్వారా 7. 8 లక్షల క్యూబిక్ మీటర్ల డిసిల్టింగ్ ద్వారా ఇసుకను తీసి ప్రభుత్వానికి భారీ ఆదాయం వచ్చే విధంగా కమిటీ ముందుకు వచ్చి ఆదివారం అడవిపుత్ర కమిటీ అధ్యక్షురాలు పొడియం ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో 12 మంది డైరెక్టర్లతో భూమి పూజ నిర్వహించారు.ఇది ఇలా ఉండగా అదే పంచాయతీలో మరికొందరు గిరిజనులు నూతనంగా సొసైటీ ఏర్పాటు చేసి డీసిల్టింగ్ ఇసుక రీచ్ కు అనుమతులు వచ్చాయంటూ గోదావరి మధ్యలో భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టి టిప్పర్ల ద్వారా ఒడ్డుకు డంపింగ్ చేస్తున్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాకుండానే ఇసుక రీచులు ప్రారంభం కావడం పట్ల గ్రామాల్లో అయోమయ స్థితి నెలకొంది.రేజింగ్ కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం పచ్చని పల్లెల్లో చిచ్చు పెడుతున్నారనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

సూర్య www.suryaa.com

సోమవారం 19, మే, 2025

# బాల్య మిత్రుల ఆత్మీయ కలయిక

## ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ - కోటగిరి సుధాకర్ బాబు

### చిన్నారులను ఆశీర్వదించిన ఏపీ మాజీ మంత్రి

### పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి నేత ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ తన బాల్యమిత్రుడు పెనుబల్లి బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. చింత అనిల్ ఆహ్వానం మేరకు తన మేనకోడళ్ళు అయిన పెనుబల్లి గ్రామానికి చెందిన చీపి శ్రీనివాసరావు జ్యోతి దంపతుల కుమార్తెలు చిరంజీవి రషిత, మధుప్రియల వస్త్రాలంకరణ వేడుకకు ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ హాజరయ్యారు. కోటగిరి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో తన అనుచర గణంతో తన మిత్రుడు రాక కోసం తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఏపీ మాజీ మంత్రి కి ఘనంగా స్వాగతం పలికి పెనుబల్లికి ఆహ్వానించారు. పెనుగల్ పెనుబల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటగిరి సుధాకర్ బాబు నివాసంలో కలుసుకొని తన బాల్యమిత్రుడు సుధాకర్ ని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఏపి మాజీ మంత్రికి శాలువాతో సన్మానించారు. అనంతరం చిన్నారుల వస్త్రాలంకరణ వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. దీనికి ముందు పెనుబల్లి మండల గౌడ సంఘం నాయకులు వేముల నరసింహారావు, చలమాల విఠల్రావు, వంగ గిరిజాపతి, బజ్జురి నాగేశ్వరరావు, మల్లెల శ్రీనివాసరావు, బొర్రా వెంకటేశ్వర్లు, చింత అనిల్, వేముల రవి, చీపి లక్ష్మారావు, బజ్జూరి గోపి, లతో కలిసి వియ్యం బంజర గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో గౌడక సామాజిక వర్గం ముందుకు సాగాలని గౌడ జాతి అభివృద్ధికి గౌడ సోదరులు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి గౌడ సంఘం పెద్దలు, గౌడ సోదరులు, కోటగిరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల కమ్యూనిస్టు పోటు ప్రసాద్ పోటు ప్రసాద్ స్మారక స్తూపావిష్కరణ






**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నీడలో పోరాటం సాగించిన పోటు ప్రసాద్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఆదివారం బోనకల్ రోడ్డులోని ఆదిత్య థియేటర్ సమీపంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దివంగత కార్మిక నేత పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని హేమంతరావు ఆవిష్కరించారు. అంతకు ముందు స్థానిక జెడ్పి సెంటర్ నుంచి స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ - సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హేమంతరావు మాట్లాడుతూ పోటు ప్రసాద్ విద్యార్థి దశ నుంచి లౌకిక వామపక్ష భావజాలంతో పని చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే సరైన మార్గమని నమ్మి తుదిశ్వాస వరకు అదే - పంథాలో పయనించారని హేమంతరావు తెలిపారు. విద్యార్థి నాయకునిగా, కార్మిక నేతగా, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా -రథసారధిగా విభిన్న రూపాల్లో ఆయన పనిచేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రసాద్ తన చివరి కార్యక్రమాన్ని ఖమ్మం కార్పోరేషన్ 40వ డివిజన్లో నిర్వహించారని ఇక్కడి ప్రజలు ప్రసాద్ను నిరంతరం జ్ఞప్తికి -తెచ్చుకునే క్రమంలో స్మారక స్తూపాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రజా పోరాటాలు నిర్వహించడమే ప్రసాద్కు -మనమిచ్చే ఘన నివాళి అన్నారు. స్మారక స్తూపం వద్ద సిపిఐ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి - ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, పోటు రాజాసాత్విక్, పగడాల మల్లేష్, స్థానిక నాయకులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా గురించిపత్రికాసమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



**వైరా సూర్య మేజర్ న్యూస్ :** వైరా మండలం కనకగిరి సిరిపురం గ్రామం మచ్చ బుజ్జి పామ్ ఆయిల్ తోట నందు ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పత్రికా సమావేశం నిర్వహించినారు ఈ పత్రిక సమావేశ ముఖ్య ఉద్దేశం రేపు తేదీ:24-05-2025 న శనివారం రోజున వైరా నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని సదుద్దేశంతో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆదివారము వైరా నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సారధ్యంలో లిసింగరేణి సంస్థ సహకారంతో వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించదలచినాము ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. ఇది వైరా నియోజకవర్గంలో ఎన్నడు ఇంత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాను నిర్వహించలేదు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి యొక్క సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు,నాయకత్వంలో ఎన్నికల్లో హామీల ప్రకారం వివిధ కంపెనీలలో మంచి జీతంతో కూడిన ఉద్యోగాన్ని కల్పించడానికి వైరా నియోజకవర్గ కేంద్రానికి కొన్ని కంపెనీలను తీసుకొచ్చి ఇక్కడున్న యువత యువకులకు అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఈరోజు వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళాలను నిర్వహించదలచినాము. ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఐదు మండలల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, మంగీలాల్ నాయక్, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, దొడ్డ పుల్లయ్య, మచ్చ బుజ్జి, బోళ్ళ గంగారావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి కిషోర్, నిప్పు సత్యం, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా(గన్ను), నిమ్మల నాగేశ్వరరావు, ముత్తరావు, హర్ష నాయక్, నియోజకవర్గంలో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూన్ 8న పసుమర్తి ప్రమాణస్వీకారం

### ముఖ్య అధితిగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు

### ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమ్మేళనం





**కల్లూరు మే18(సూర్య న్యూస్) :** పట్టణ పరిధి హిమాలయ రెస్టారెంట్లో ఆదివారం కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా కల్లూరు పట్టణ ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా జూన్ 8వ తారీఖున కల్లూరు పట్టణంలో నిర్వహించు ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ హాజరవుతున్న నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మీయ సమ్మేళనంలో పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# "చిన్నారులను" ఆశీర్వదించిన" : వేరంశెట్టి సీతారాములు



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ఆదివారం జరిగిన గాజులు మహేష్ రాణి దంపతుల కుమారుల పంచ కట్టు వేడుక కార్యక్రమంలో పాల్గొన్న వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరంశెట్టి సీతారాములు చిన్నారుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల జాకోబ్, దురిశెట్టి నరసింహారావు, బుడిగి వెంకన్న ,మోర్ శ్రీకాంత్ ,నరేష్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు,

# మైనార్టీ గురుకుల కళాశాలలో ముస్లిం విద్యార్థులకు ప్రవేశలు




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం (ఎం.పి.సి, బై.పి.సి. )లో ప్రవేశం కోరుకునే పేద ముస్లిం మైనారిటీ విద్యార్థులు అడ్మిషన్ తిసుకోవలని కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య తేలిపారు. స్థానిక వెంగళరావు నగర్ లో గల మసీద్ వారు మాట్లాడుతూ కళాశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య, వసతి, భోజన సౌకర్యాలు కలవు కావునా ఈ అవకాశని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగిచుకోని ఆసక్తి వున్న ముస్లిం విద్యార్థులు గుడిపాడు రోడ్డులో ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా వున్న తెలంగాణ మైనారిటీ కళాశాల నందు సంప్రదించాలని కొరారు.ఈ కార్యక్రమములో మసీద్ పెద్దలు,కళాశాల టీచర్లు పలుగొన్నారు.

# పాతబస్తీ అగ్ని ప్రమాద ఘటన పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

### ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



హైదరాబాద్ పాత బస్తీలోని మీర్ చౌక్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం దురదృష్టకరమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే వారు త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రముఖ వ్యాపారి బోనగిరి ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:** మండలం కేంద్రంలో ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనగిరి ఆంజనేయులు కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. ఆంజనేయులు సతీమణి వెంకట వీరమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వెంకట వీరమ్మ చిత్రపటానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె భర్తతో పాటు కుమారులు ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు లక్ష్మీ నర్సింహారావును ఓదార్చారు. మంత్రి వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో కూడిన వర్షం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** సత్తుపల్లి లో సాయంత్రం వేళ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా వాహనదారులు వాహనాలు నిలిపి ప్రక్కనే ఉన్న షాపుల్లోకి వెళ్ళి తలదాచుకున్నారు .గత నాలుగు రోజుల నుంచి భానుడి తీవ్రతకు ఇబ్బంది పడుతున్న ప్రజలు వర్షం కురవటంతో సత్తుపల్లి ప్రాంత వాసులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగింది అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరికలు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామంలో వివిధ పార్టీల నుంచి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరికలు.. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి.త్వరలో మరీ కొన్ని పార్టీ నాయకులు కూడా జెరే అవకాశం ఉంది . కాచిరాజుగూడెం గ్రామమ్ కాకుండా మిగతా గ్రామాల్లో కూడా వేరే పార్టీ కాంగ్రెస్ సానుభూతి పర్లు కాంగ్రెస్ నాయకులుకి టచ్ లో ఉన్నారు .కాంగ్రెస్ చేసే అభివృద్ధి పనులు చూసి మిగతా నాయకులు జెరగడానికి ముగ్గు చూపిస్తున్నారు.

## ఫాదర్ వినయ్‌కి ఘన సన్మానం

### సేవలను ప్రశంసించిన కామేపల్లి ఆర్.సి.యం చర్చి సంఘస్తులు సాంప్రదాయబద్ధంగా వీడ్కోలు



**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్ :** కామేపల్లి ఆర్.సి.యం చర్చి సంఘస్తులు ఫాదర్ గార వినయ్ ను ఆదివారం శాలు వా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.సింగరేణి విచారణ గురువులు, స్థానిక చర్చి ఫాదర్ వినయ్ ముదిగొండ మండలం బాణాపురంకు బదిలీ కావ డంతో సంఘస్తులు ఘనంగా సన్మానించా రు.రెండేళ్లు పాటు వారు అందించిన సేవ లను ప్రశంసించారు.ఫాదర్ వృత్తికే విన య్ వన్నెతెచ్చారని అన్నారు.సంఘ అభ్యు న్నతికి చర్చి అభివృద్ధికి ఎనలేని విధంగా సేవలు అందించారని అభినందించారు. సాంప్రదాయ బద్ధంగా వీడ్కోలు పలికారు. రెండేళ్లపాటు తనకు సహకరించిన సం ఘంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఫాద ర్ వినయ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తె లిపారు.తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.జీసస్ సందేశాన్ని ఫాదర్ వివరించారు.ఘనంగా నిర్వహించిన ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో పంతులు శీల పాక వీరభద్రం,సంఘస్తులు చిలుముల ఆనందరావు, శీలపాక శేషయ్య, మార్క పుడి రాంబాబు, బుట్టి ప్రభాకర్, చిలు ముల రమేష్, గోపి ఆర్యన్,మాధవి, సునీ త, చిలుముల ఉపేంద్రమ్మ, శీలపాక స త్యవతి, ప్రమీల,చిప్పలపల్లి నాగలక్ష్మి, స్వ రూప, కురపమ్మ, సైదమ్మ,దొడ్డిగర్ల ఆరో గ్యం, కురం రాంబాయమ్మ, చిలుముల భాగ్యమ్మ, రీనా, చిట్టి,మేదర లక్ష్మి, చిప్ప లపల్లి సింగ్,చిప్పలపల్లి కీర్తి,కుమారి, షా హినా తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో గత ప్రభుత్వాల మేలు





### ఏపీ ప్రజలు జగన్ కావాలనింటున్నారు

### తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి

### ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించాలి

### వైయస్సార్సీపి నేత, ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో మరలా టిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ని కోరుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్లో మరలా జగన్ కావాలని ప్రజలు భావిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. పెనుబల్లి మండల కేంద్రంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఏపీ మాజీ మంత్రి రాజకీయాలపై మాట్లాడే పరిస్థితి లేదు అంటూనే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల గత ప్రభుత్వాల పనితీరు, నేటి ప్రభుత్వాల పనితీరు గురించి ఇరు రాష్ట్రాల ప్రజలు భేరేజు వేసుకుంటున్నారని అన్నారు. ఇంకా ఎన్నికలకు చాలా సమయం ఉన్నందున ఇప్పుడు ఉన్న పరిస్థితి ఇలాగే ఉంటుందని చెప్పలేమన్నారు. తెలుగు రాష్ట్రాలలో గత ప్రభుత్వాల పనితీరే బాగుందని అధిక శాతం ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో గత ప్రభుత్వాలను వదులుకున్నందుకు ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. ఏపీ ప్రజలు జగన్ కావాలని అంటున్నారని జగన్ మూడు పూటలా కడుపునిండా అన్నం పెట్టారని బిరియాని పెడతాన నన్నందుకు కూటమికి మద్దతు ఇచ్చామని మూడు పూటల అన్నం పాయే... బిర్యానీ పోయే.. అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఉందని తన దృష్టికి వచ్చిందని అన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ ని ఓడించి తప్పు చేశామన్న భావనలో ఉన్నారని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ని, ఏపీలో జగన్ ని కోరుకుంటున్నారని ప్రజల భావనలు చెబుతున్నానని అన్నారు. ముఖ్యమంత్రి అంటే ప్రజలను భయపెట్టే విధంగా కాకుండా భరోసా కల్పించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రజలకు భరోసా రాష్ట్రాన్నిముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రస్తుతం ప్రజలు సమయం కోసం, ఎన్నికల కోసం మాత్రమే ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు.

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక కాచిరాజుగూడెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా , షేక్ సైదులు, చాంద్ పాషా, గౌరవ సలహాదారులుగా జాన్ మహమ్మద్‌ల నియామకం..

### "నూతన కమిటీకి పలువురి శుభాకాంక్షలు..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం నిర్మితమైన రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో నూతన కమిటీ నియామకం జరిగింది. ఆదివారం కాచిరాజు గూడెంలో గల లిమస్జిద్ ఎ బుర్హాన్ మస్జిద్ ఆవరణలో ఆర్ పీ వీ సంస్థ నూతన కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా షేక్ సైదులు, చాంద్ పాషా, గౌరవ సలహాదారులుగా జాన్ మహమ్మద్, ఉపాధ్యక్షులుగా మీరాసాహెబ్, సహాయ కార్యదర్శి రహీమ్, కోశాధికారిగా ... ఈసీ సభ్యులుగా దావూద్ సాహెబ్, ఖాదర్, సైదులు మదార్, చాంద్ మియా యాకుబ్ పాషా తదితరులను నియమించి, శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్. పి. వి. సంస్థ పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, ఆర్.పి.వీ. ముస్లిం మైనార్టీ నాయకులు, సదర్, పూర్వ సదర్ లు తదితరులున్నారు..

## ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఉద్యమిద్దాం..





రాజ్యాంగ పరిరక్షణ కోసం వేదికయై.. చేయి చేయి కలుపుదాం...

### ఆర్. పి. వి. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ అలి మాట్లాడారు.. (ఆర్ పి వి) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు... ముందుగా తెలంగాణ రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు.. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు ₹ లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞతర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలిస్తే వారికి కృతజ్ఞత సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.. అదేవిధంగా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించిన యెడల మహాత్మా గాంధీజీ చూపిన గాంధేయవాదంతో ముందుకు సాగుతూ.. సమస్యలను పరిష్కరింప చేసుకుంటూ వెళ్ళడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థకు చెందిన కమిటీలు ప్రతి గ్రామంలో నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయన్నారు. అనంతరం కూసుమంచి సీఐ సంజీవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప కార్యమని, ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణను రక్షించుకుంటూ.. మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న సయ్యద్ సాదిక్ ఆలికు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు.. శాంతియుత మార్గంలో నిర్వహించే కార్యక్రమాలు సంతోషదాయాకమని ఇతర ఆర్గనైజేషన్లు కూడా రాజ్యాంగ పరిరక్షణ వేదిక నిర్వహించే కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకునే రోజు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈద్గా మైదానంలో మొక్కను నాటారు..ముస్లిం మైనార్టీల ఐక్యతకు నిదర్శనంగా అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశం విజయవంతమైంది.. ఈసమావేశంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఆసిఫ్, అజహరుద్దీన్, లాడెన్ తదితరులు పాల్గొన్నారు..

# జి.ఎం నియామకం ఎప్పుడు...?




**అటకెక్కిన సి అండ్ ఎం.డి హామీ**

**సుమారు రూ. 4 కోట్ల తో జి.ఎం కార్యాలయం నిర్మాణం**

**2 మిలియన్ టన్నుల ఉత్పత్తి అందే దగ్గర ఉన్న జి.ఎం**

**14 మిలియన్ టన్నుల ఉత్పత్తి అందించే సత్తుపల్లికి ఎందుకు జి.ఎం లేరు**

**సత్తుపల్లి లో సింగరేణి చరిత్ర 20 సంవత్సరాలు**

**ఫలాలు అన్నీ కొత్తగూడెంకు**

**జి.ఎం నియామకం జరగకుండా భద్రాద్రి జిల్లా అధికారులు , నాయకులు అడ్డుపడుతున్నారంటున్న సత్తుపల్లి కార్మికులు , నాయకులు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** సత్తుపల్లి లో సింగరేణి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ ప్రారంభమై సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్న నేటికి జి.ఎం నియామకం లేకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తున్నా జి.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం అందని ద్రాక్షలుగానే మిగులుతున్నాయి అని వాపోతున్న జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు. సత్తుపల్లిలో 2005 సంవత్సరం నుండి సింగరేణి సంస్థ కార్యాకలాపాలు సాగిస్తూ, లక్షల మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీస్తూ , కోట్లు గడిస్తుంది.కాని 2 మిలియన్ టన్నుల బొగ్గును అందిస్తున్న కొత్తగూడెంలో జి.ఎం ఉంటుండటంతో సత్తుపల్లి లో కార్మికులు , సిబ్బందికి తలనొప్పిగా మారిందంటున్నారు. సింగరేణి కార్మికులు. సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి చిన్న పనికి కొత్తగూడెం జి.ఎం ఆఫీస్ కి వెళ్ళాల్సి రావటం తలనొప్పిగా మారిందని , ఇలా కష్టమని భావించిన ఉద్యోగులు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి , స్థానికంగా సత్తుపల్లి లో జి.ఎం కార్యాలయం నిర్మించాలని కోరటంతో , ఉద్యోగుల ఒత్తిడి మేరకు 2022 అక్టోబర్16న సింగరేణి జి.ఎం కార్యాలయంకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.4 కోట్లతో జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తి చేసినప్పటికి , కార్యాలయాన్ని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని , కార్యాలయం నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం జి.ఎం కార్యాలయం ప్రారంభ విషయంలో మీనమేశాలు లెక్కిస్తుండటంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్మిక సంఘాలు జి.ఎం కార్యాలయం ప్రారంభించాలని పలమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి కూడా యాజమాన్యం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని.స్వయంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఇటీవల సత్తుపల్లి పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని , జి.యం కార్యాలయం ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని ఉద్యోగులు , కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు కోట్లతో నిర్మాణం పూర్తయిన జీ.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం లేకపోవటంతో, వృధాగా మిగిలిపోయిందంటున్నారు కార్మికులు. 20 సంవత్సరాలు చరిత్ర కలిగిన సత్తుపల్లి సింగరేణి లో జి.ఎం నియామకం జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి అధికారులు , కార్మిక సంఘాల నాయకులు అడ్డుకుంటున్నారని సత్తుపల్లి లోని పలు సంఘాల నాయకులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జి.ఎం నియామకం జరిగినట్లయితే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు , పలు కాంట్రాక్టులు దక్కే అవకాశం ఉంటుందని , జి.ఎం నియామకం చేపట్టకపోవడంతో చోటా , మోట కాంట్రాక్టులు అన్నీ కొత్తగూడెం వాళ్లకు దక్కుతున్నాయని.సత్తుపల్లి లో జనరల్ మేనేజర్ నియామకం చేపడితే ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారమవుతాయని కార్మికులు తెలుపుతున్నారు.సత్తుపల్లిలో సింగరేణి సంస్థ జి.ఎం కార్యాలయం ప్రారంభమైతే సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని కార్మిక సంఘాల నాయకులంటున్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి రవాణా జరుగుతుండటంతో స్వయంగా సి అండ్ ఎండి బలరాం ఉద్యోగులను అభినందించి త్వరలోనే జి.ఎం నియామకం చేపడతామని హామీ ఇచ్చిన పట్టించుకోని స్థానిక అధికారులు.బొగ్గు ఉత్పత్తి లో సత్తుపల్లిని ముందు వరుసలో నిలబెట్టిన ఉద్యోగుల గురించి సింగరేణి యాజమాన్యం పట్టించుకోవట్లేదని , ఉద్యోగుల శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయలు లాభం వస్తున్నా , సింగరేణి సంస్థ మాత్రం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి , రవాణాలో తలమానికంగా ఉన్న సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాలయం త్వరగా ప్రారంభించి ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని కార్మిక సంఘాలు , కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** భూభారతిలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని అమ్మగూడెంలో ఆదివారం పర్యటన సందర్భంగా స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎన్ని దరఖాస్తులు అందాయి వాటిలో ఎన్ని పరిష్కరించారు.అవి ఏ స్థాయిలో ఉన్నాయి ఇన్ని బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను శరవేగంగా చేపట్టాలని ఆదేశించారు. వాటి పరిష్కారంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆదేశించారు.వివిధ సమస్యలపై గ్రామస్తులు మంత్రికి వినతి పత్రాలు అందించారు.అనంతరం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,శాఖమూరి రమేష్,కోడలి గోవిందరావు నెల్లూరు భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, అడపాల రామారావు, గండు జానయ్య,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయాలి



మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** యువత క్రీడలలో దాగివున్న సృజనాత్మక శక్తిని మెరుగు తీసుకోవాలని నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు అన్నారు. మండలంలోని రాయి గూడెంలో యువతకు తన సొంత ఖర్చులతో క్రికెట్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతుగా కిట్లను అందించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విదేశాల వరకు తన క్రీడల తో ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు,యువజన నాయకుడు నంబూరి నరేష్,సోమనబోయిన సాయి నవీన్,రేణుకా రావు,గాలం వీరబాబు,లింగం వేణు గోపాల్,వినయ్,పిట్టల గోపి,నంబూరి రాఘవేంద్ర, కాలంగి గణేష్ ,లక్ష్మణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాల నిర్మాణానికై పోలిశెట్టి గూడెంలో పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టి గూడెం గ్రామంలో, మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కై ,అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున జన సమూహమై మహానీయుడు ఆశయ సాధన కోసమై, పేదల ఆశాజ్యోతి బడుగు,బలహీన, వర్గాల పాలిట పెద్ద దిక్సూచిగా, ఉన్నటువంటి మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని ఊరు ప్రజలంతా కలిసి తమ ఊర్లో ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నారు, దాని గాను నిన్న దిక్సూచిగా ఉన్నటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, లేకున్నట్లయితే పూర్వం మన ధర్మ శాస్త్రంలో ఏ విధంగా అయితే మూతికి ముంత ముడ్డికి తాటాకు కట్టుకొని ,తమ తమ కుల వృత్తులు లో ఉన్న ఎట్టి షాకిరి బాపన రాజులకు చేయాల్సిందే, కాబట్టి అలాంటి చాకిరి నుండి విముక్తి పొంది, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్, హక్కులు, కల్పించడం ద్వారా శ్రీ పురుషు, సమాజానికి అంటరానితనానికి అణిచివేతకు అనేక మార్గాలకు విముక్తి కల్పించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, నిన్న సూటు బూటు వేసుకుంటున్నమంటే కారణం, నలుగురిలో సగర్వంగా, తల ఎత్తుకొని తిరుగుతున్న మంటే కారణం భారత రాజ్యాంగం, అని ఊరు ప్రజలు వాపోహించారు, కాబట్టి అటువంటి మహానీయుడిని విగ్రహం తమ ఊర్లో పెట్టుకోవడం చాలా ఆనందకరమని అని అన్నారు,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రైట్ ఛాయిస్ వర్కింగ్ పీపుల్స్ అంబేద్కర్ యూత్ కొట్టే ఎంకన్న ,బచ్చలకూరి బాలరాజు, కొట్టే సుధాకర్ ,శ్రీకాంత్ వెంకన్న, నరసయ్య, సురేష్ ,సీతారాములు, %ంఎ% లాలు, ఉపేందర్,జానీ, సైదులు, మస్తాన్ ,మల్లయ్య, పాల్గొన్నారు

VIJAYA ENGINEERING COLLEGE
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad)
Wyra Road, Ammapalem, Khammam-Phone :9951962799, 9951262799 9542782799, 9949064353, Email : vec.vijaya@gmail.com, www.vjeckmm.edu.

FACULTY RECRUITMENT

Applications are Invite from Suitable Candidates with good academic record and expereince for a few faculty positions in the departments of

CSE, CSE(AI&ML), CSE (DATE SCIENCE) ECE, EEE, PHYSICS, CHEMISTRY MATHEMATICS, ENGLISH, MBA

Qualifications, Experience & Salary : As per AICTE Norms

* salary is not a contstraint for deserving candidates.
* NET/SLET/SET of Ph.D is complusory for Maths, Chemistry, Physics & English Candidates
* Minimum two years experience is required for MBA Faculty.

Interested and eligible candidates can apply by sending their latest resume along with certificates by mall to vec.vijaya@gmail.com immediately.

P.USHA KIRAN KUMAR, M.Tech
Secretary

SWARNA BHARATHI
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)
UGC -Autonomous
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002

FACULTY RECRUITMENT

Wanted Professors, Associate Professors, Assistant Professors in the Departments of **CSE, CSE (AI & ML), CSE (Data Science), ECE, EEE, English, Maths, Physics, Chemistry, MCA & MBA.** Qualifications and Pay Scale are as per AICTE Norms.

Applicants may send their resumes to principal@sbit.ac.in on or before 22-05-2025. Interested candidates may also walk in on 23-05-2025 along with all original certificates. Qualifications and Pay Scale are as per AICTE Norms.

**Dr. G. Raja Kumar,** M. Tech., Ph.D., Principal
**Sri G. Krishna,** M.Sc., M.Ed., Chairman

Place: Khammam
Date: 18-05-2025

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)ని ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు పర్యవేక్షించారు.

# అఖిలభారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం డివిజన్ అధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవఎన్నిక



**కొత్తగూడెం,సూర్య(మేజర్‌న్యూస్)–** అఖిలభారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం డివిజన్ మహాసభ లింగాల వీరభద్రం అధ్యక్షతనన ఆదివారం జరిగింది. ఈ మహాసభలో డివిజన అధ్యక్ష కార్యదర్శులుగా చింతా వెంకటేశ్వర్లు, బానోతు ధర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు మరో 9 మందిని కమిటీ ఎన్నుకున్నది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొని ఉన్న రైతాంగ సమస్యలను పోడు భూముల సమస్యలను, ప్రభుత్వం పరిష్కరించే వరకు రైతులతో ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చిందని ఈ చట్టాలు రద్దు చేయాలని అనేక రైతాంగ పోరాటాలు చేయటం ఫలితంగా తాత్కాలికంగా వెనక్కు తీసుకొని దొడ్డిదారిన ఇప్పుడు అమలు చేయడం కోసం మరో ప్రయత్నం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా రైతాంగ ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు సబ్సిడీలో విత్తనాలు ఎరువులు పంపిణీ చేయాలని కోరారు. జిల్లాలు నకిలీ విత్తనాల కారణంగా రైతులు దగా పడే అవకాశం ఉందని కల్తీని నిరోధించడం కోసం అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని విమర్శించారు.

# మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ,జూనియర్ ఆఫీసర్ పోస్టుల అభ్యర్థులకు వ్రాత పరీక్ష




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2–గ్రేడ్), జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)(ఈ1–గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2–గ్రేడ్) '35 ఖాళీలకు గాను అర్హులయిన '115' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '102' మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)( ఈ1–గ్రేడ్) '2' ఖాళీలకు గాను అర్హులయిన '2' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '2' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. ఈ పరీక్షను జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్సనల్) ఆర్సి బెర్నడెట్ నికోలస్ పర్యవేక్షించారు. పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు,పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్లు సిహెచ్.రామ బ్రహ్మం, జి.రాంచందర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్‌కు రూ.162.54కోట్లు విడుదల

**వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు**

**ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్ :** వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు –పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచసుందరి( అందాల) పోటీల నిర్వహణ పైన ఉన్న శ్రద్ధ,ధాన్యం కొనుగోలుపై లేదు

**మరో నెల రోజులు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయి అనే సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటనహాస్యాస్పదం**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పైన సరైన శ్రద్ధ కనపర్చడం లేదు అని ఇదే సమయంలో ప్రపంచ సుందరి అందాల పోటీల నిర్వహణ పైన మంత్రులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనపర్చడం దురదృష్టకరం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో పైడిపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయలేదు అని నెలలు తరబడి రైతులు ధాన్యం అమ్ముకోనుటకు పడిగాపులు కాస్తున్నారు అని అన్నారు , ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పైన రైతులు వడదెబ్బ తగిలి మరణించిన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి చేయుటకు రాష్ట్ర మంత్రులు శ్రద్ధ కనపర్చడం లేదు అన్నారు,ప్రపంచ సుందరి అందాల పోటీల నిర్వహణ పైన చేస్తున్న ఖర్చు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు సమకూర్చేందుకు ఉపయోగించి రైతులు ఇబ్బందులు తొలిగించే అవకాశాలు ఉన్నాయి అని అన్నారు, అకాల వర్షాలు తో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నా మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కారం చేయడం లేదని మిల్లర్ల దయ దాక్షణలపై ఆధారపడి ధాన్యం కొనుగోలు జరుగుతుంది అని అన్నారు,మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు వస్తాయి అని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో ముప్పై రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయి అని సమీక్ష సమావేశంలో ప్రకటించారు అని అంటే మరో నెల రోజులు ధాన్యం రైతులు పడిగాపులు భరించాలా అని ప్రశ్నించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర మంత్రులు సందర్శించి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి అని కోరారు, అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, గోపవరం సొసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, హరి వెంకటేశ్వరరావు కృష్ణమూర్తి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో బాల్య వివాహాలు నివారించటం ప్రతి ఒక్కరి బాధ్యత – సీడీపీవో దయామణి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మే18)జిల్లా మండలాల్లో బాల్య వివాహాలు నివారించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయమాణి అన్నారు. ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి ప్రతిబంధకాలని ఎన్నో అనర్ధాలకు దారితీస్తాయని తెలిపారు. 18 ఏండ్లు నిండని బాలికలలో శరీరక, మానసిక పెరుగుదలల్కొగింక పరిపక్వత సరిగా ఉండదన్నారు. బాల్య విహహాల నిరోధక చట్టం ప్రకారం గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యదర్శి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, తహసీల్దార్,సీడీపీవో, ఆర్‌డీవో, కలెక్టర్ లకు బాల్య వివాహాలు నిరోధించే అధికారం ఉందన్నారు. బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే 1098 కి కాల్ చేసి సమాచారం ఇస్తే హెల్ప్ ల్కెన్ సిబ్బంది, కార్యదర్శి, పోలీస్, ఐసీడీఎస్ ఆ ఇంటిని సందర్శించి విచారించటం జరుగుతుందన్నారు. కారేపల్లి మండల చింతలపాడులో మైనర్ బాలిక కు ఈనెల 21న వివాహం చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిసి అధికారులు వెళ్ళి బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందన్నారు. పెడచెవిన పెడితే చట్టప్రకారం వరుడుతో పాటు తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయన్నారు.

# వివాహ వేడుకల్లో పోట్రు ప్రవీణ్ బిజీ బిజీ





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 18 :** మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు పోట్రు ప్రవీణ్ పెనుబల్లి మండల పరిధిలోని కుప్పెనగుట్ల గ్రామానికి చెందిన ఈలపోలు సత్యం సావిత్రి దంపతుల కుమారుడు చిరంజీవి చెన్నారావు చిరంజీవి అనూషాల వివాహ వేడుకల్లో ఆదివారం తన అనుచరులతో కలిసి పాల్గొని అట్టి నూతన వధూవరులను ప్రవీణ్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ అనుచరులు కుప్పిన గుంట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు